సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
సోమవారం,3 ఫిబ్రవరి 2025 8 పేజీలు

# ప్రభుత్వ విప్ నాయకర్‌కు తప్పిన ప్రమాదం..
## పలువురి పరామర్శ





**నరసాపురం,మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ ఆదివారంనరసాపురం నుంచి విజయవాడ వెళుతూ ఉండగా మచిలీపట్నం దగ్గర ఎమ్మెల్యే వాహనానికి అడ్డుగా బైక్ రావటంతో కారు అదుపు తప్పింది. పక్కనే ఉన్న ముళ్లపదల్లోకి కారు దూసుకుపోయింది. దీంతో పెను ప్రమాదం తప్పింది. బైక్పై వెళ్తున్న వారికి కూడా చిన్న గాయాలతో క్షేమంగా ఉన్నారు. వెంటనే నరసాపురం చేరుకున్న నాయకర్‌ను ఆయననివాసందగ్గరపార్టీ ప్రముఖులు,అభిమానులు పరామర్శించారు. విషయం తెలవగానే ఎమ్మెల్యే నివాసానికి పెద్ద ఎత్తున అభిమానులు హాజరయ్యారు. ఆయన క్షేమంగా ఉండి అందరి తోటి మాట్లాడటంతో ఊపిరి పీల్చుకున్నారు. తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ

- తరువాయి 2లో..

## సిఎంకి స్వాగతం పలికిన ఎంపీ పుట్టా మహేష్



**దిల్లీ/ఏలూరు,మేజర్‌న్యూస్:** దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ఎన్డీఏ కూటమికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించేందుకు ఆదివారం దిల్లీకి చేరుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని ఢిల్లీ ఎయిర్ పోర్ట్‌లో సహచర ఎంపీలతో కలిసి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం సీఎం చంద్రబాబునాయుడుకి పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు.

### మంత్రి పార్థసారథి చాణక్యంతో
# వైసిపి కోటకు బీటలు !

- 10 మంది వైఎస్ఆర్సిపి కౌన్సిలర్లు టిడిపిలో చేరికకు రంగం సిద్ధం
- టిడిపి ఖాతాలోకి వైస్ చైర్మన్ - చైర్‌పర్సన్‌పై అవిశ్వాసానికి రంగం సిద్ధం ?




**నూజివీడు,మేజర్‌న్యూస్:** రాజకీయపరంగా ప్రతాప్ అంటే నూజివీడు. నూజివీడు అంటే ప్రతాప్అప్పారావు.ఇటువంటి రాజకీయ సాంప్రదాయానికి ముగింపు పలికారు మంత్రి కొలుసు పార్థసారథి. మంత్రి పార్థసారథి విజయం సాధించిన నాటి నుండి నూజివీడు పట్టణంపై దృష్టి సారించారు. మురుగు కాలువల్లో పూడిక తీతివేత నుండి పలు అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టిసారించి,నిధులు మంజూరు చేయించారు. ఇదంతా మంత్రి రాజకీయ చాణక్యంతోనే చేశారు అని చెప్పడంలో ఎటువంటి సందేహంలేదు .ఫలితంగా వైసిపికి చెందినమాజీ శాసనసభ్యులు ప్రతాప్ అప్పారావు కోటకు బీటలు వాటే పరిస్థితి ఏర్పడింది. ప్రతాప్ అప్పారావునీ నమ్ముకుని ఆయన వెంట నిత్యం తిరిగినవేరే తిరుగుబాటు బావుట ఎగరవేసి టిడిపిలో చేరేందుకు సిద్ధం అయ్యారు కౌన్సిలర్లు. సోమవారం వైస్‌చైర్మన్ ఎన్నిక జరగనుంది. పురపాలక సంఘంలో పార్టీ బలాబలాలను పరిశీలిస్తే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి 24 మంది,

- తరువాయి 2లో..

### పోలవరం విధ్వంసంతో
# చరిత్ర హీనుడిగా జగన్

- కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి భారీ కేటాయింపుల పట్ల హర్షం
- మంత్రి నిమ్మల రామానాయుడు



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ జీవనాడి, కరువు రహిత రాష్ట్రంగా మార్చే పోలవరంప్రాజెక్టు గురించి మాట్లాడే అర్హత జగన్‌కు, వైసిపి నాయకులకు లేదని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు తెలిపారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి ఆర్థిక అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వడం పట్ల హర్షంవ్యక్తం చేశారు. కేంద్రంలో మోడీ నాయకత్వంలో, రాష్ట్రంలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ల నాయకత్వంలో డబల్ ఇంజన్ పాలన వల్లనే పోలవరం, అమరావతి, స్టీల్ ప్లాంట్, జలజీవన్ పొడిగింపు వంటి ప్రయోజనాలు రాష్ట్రానికి కలిగాయన్నారు. 2014లో రాష్ట్ర విభజన తరువాత జరిగిన నష్టం కన్నా 2019-24 జగన్ పాలనలో జరిగిన నష్టమే ఎక్కువ అని మంత్రి రామానాయుడు తెలిపారు. నాడు పోలవరంను జగన్ విధ్వాంసానికి పాల్పడితే నేడుచంద్రబాబుపునర్నిర్మానం చేస్తున్నారన్నా రు. పోలవరం ప్రాజెక్టు గురించి జగన్,వైసీపీ నాయకులు,అవినీతి, అసత్యాల కరపత్రికలో అబద్ధాలు పదేపదే చెబుతున్నా రంటూ దొంగే దొంగ అన్నట్లుగా ఉందన్నారు. 2019కి ముందుఎన్నడూ లేని ఫేజ్ ,వన్ ఫేజ్ టూలను పోలవరంలో జగన్ తీసుకొచ్చి తీవ్రమైన తప్పిదం చేశాడన్నారు. పోలవరం ప్రాజెక్ట్ చరిత్రలో 41. 15 మీటర్లు మరియు 45.72 మీటర్లు అంటూ రెండు పేజ్ లను కేంద్రానికి పంపి జగన్ చేసిన పాపంనేడు రాష్ట్రానికి శాపంగా మారిందన్నారు. చంద్రబాబు హయాంలో 18 నెలలు శ్రమించిన నిర్మాణం పూర్తయిన డయాఫ్రం వాల్ ధ్వంసం చేసిన జగన్ చరిత్ర హీనుడిగా మిగిలిపోతాడు అన్నారు. నాడు జగన్ డయాఫ్రం వాల్ ధ్వంసం చేస్తే నేడు చంద్రబాబు 990 కోట్లతో తిరిగి నిర్మాణం ప్రారంభించి 2025 డిసెంబర్ కల్లా పూర్తి చేస్తున్నారన్నారు. పోలవరం నిర్వాసితులకు నాడు 2017లో 830 కోట్లు, నేడు 2024 లో 1000 కోట్లు ఇచ్చి న్యాయం చేసింది

- తరువాయి 2లో..

# నిబంధనలకు అతీతంగా మద్యం షాపులు








### - బార్ తరహ సిట్టింగులు

**భీమవరం,మేజర్‌న్యూస్:** పశ్చిమగోదావరి జిల్లాలో నిబంధనలకు విరుద్ధంగా మద్యం షాపుల నిర్వాహకులు బార్ తరహా సిట్టింగ్ ఏర్పాటు చేయడం తీవ్ర విమర్శలకు గురవుతోంది. మద్యం షాపుల వెనుక గ్రీన్ కలర్ తెరలతో కట్టి, మద్యం ప్రియుల కోసం ప్రత్యేకంగా సెట్టింగ్స్ ఏర్పాటు చేయడం, వారికి కావాల్సిన తినుబండారు స్టాల్స్ కల్పించడంతో ఇది చూసిన ప్రజలు అసహనం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి అక్రమ సౌకర్యాలతో మద్యం సేవించే వారు మరింతగా ప్రోత్సాహితులై, హద్దులు లేకుండా మద్యం తాగుతున్నారు. మద్యం మత్తులో స్పృహ కోల్పోయి అక్కడే పడిపోవడం,కొన్ని సందర్భాల్లో మరణించడం వరకూ పరిస్థితి దారితీసింది. ఈ విషయాన్ని పట్టించుకునే నాథుడు లేకపోవడంతో మద్యం షాపుల నిర్వహణ మరింతగా రెచ్చిపోయి ప్రతి షాపు వద్ద ఇటువంటి బార్ తరహా సిట్టింగులు

- తరువాయి 2లో..

## రాష్ట్రపతిపై అనుచిత వ్యాఖ్యలకు రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలి

- ఎమ్మెల్యే చిర్రి బాలరాజు డిమాండ్



**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్ :** గిరిజన మహిళ రాష్ట్రపతి ద్రౌపది ముర్ముపై కాంగ్రెస్ పార్టీ నాయకులు సోనియా గాంధీ,రాహుల్ గాంధీ పార్లమెంటు వేదికగా పూర్ లేడీ,బోర్ కొడుతుంది అంటూ వ్యాఖ్యలు చేసి అవమానపరడాన్ని ఖండిస్తున్నామని, తక్షణమే వారు బహిరంగంగా క్షమాపణ చెప్పాలనిశాసనసభ్యులు చిర్రి బాలరాజు డిమాండ్ చేశారు. ఆదివారం బర్రింకలపాడు ఆయన క్యాంపు

- తరువాయి 2లో..

# ఛాంబర్స్ మెరిట్ స్కాలర్ షిప్ టెస్టుకు స్పందన






**పాలకొల్లు, మేజర్ న్యూస్:** స్థానిక ఛాంబర్స్ విద్యాసంస్థలలో పదోతరగతి,ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు మెరిట్ స్కాలర్షిప్ టెస్టుది ఆదివారం నిర్వహించడం జరిగినది. ఈ స్కాలర్షిప్ టెస్ట్‌కు పాలకొల్లు పరిసర ప్రాంతాల ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుండి , జూనియర్ కళాశాలల నుండి విద్యార్థులు 2436 మంది విద్యార్థులు హాజరయ్యారు. ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన స్కాలర్షిప్ టెస్టుకు అనూహ్యస్పందన లభించినదని కళాశాల చైర్మన్ కెవిఆర్ నరసింహారావు అన్నారు. ఈ మెరిట్ స్కాలర్షిప్ టెస్ట్ ద్వారా ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు నగదు బహుమతులు అందజేయడం జరుగుతుందని అన్నారు. పరీక్ష ప్రశ్నా పత్రాలను మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్‌రావు విడుదల చేయడం జరిగినది. ఆయన మాట్లాడుతూ మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి విద్యార్థులకు ఛాంబర్స్ విద్యాసంస్థలు అతి తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్యను అందిస్తుందని త్వరలో గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలు నిర్వహించుకోబోతుందని అన్నారు. కళాశాల సెక్రటరీ కె.వి సీతారామరాజు మాట్లాడుతూ పాలకొల్లు మండలం పరిసర ప్రాంతాల విద్యార్థులకు వివిధ కంపెనీలలో ఉద్యోగాలు కల్పించడం,యూనివర్సిటీ ర్యాంకులు,స్టేట్ ర్యాంకులు విద్యార్థులు సాధించుటకు ఎంతో కృషి చేస్తున్న అధ్యాపక బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమానికి కళాశాల అడిషనల్ చైర్మన్,తటవర్తి కృష్ణమూర్తి ఛాంబర్స్ కామర్స్,ఇండస్ట్రీ సెక్రటరీ,కటారి నాగేంద్ర,ఛాంబర్స్ కోశాధికారి నెలకుర్తి సత్యనారాయణ, డాక్టర్ వర్మ ,జయప్రకాష్ కిరణ్ సుబ్రహ్మణ్యం అన్న నాగభూషణం,మామిడి బాబు,అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## రాష్ట్రపతిపై అనుచిత వ్యాఖ్యలకు రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలి

మొదటిపేజి తరువాయి

కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ దేశాన్ని ఏలిన నాయకులు ఇలాంటి అనుచితి వ్యాఖ్యలు చేయడం కాంగ్రెస్ పార్టీకి చెల్లిందని విమర్శించారు. మరోసారి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే తగిన బుద్ధి చెప్తామని ఎమ్మెల్యే హెచ్చరించారు. బొరగం వెంకటలక్ష్మీ మాట్లాడుతూ విదేశీయులు,స్వదేశీయుల ముసుగులో ఉండి గిరిజనులపై చిన్న చూపు చూస్తూ రాష్ట్రపతి అని చూడకుండా మొరముపై జాతి వివక్ష చూపించారని అన్నారు జాతీయ పార్టీ స్థాయి నుంచి ప్రాంతీయ పార్టీకి దిగజారిన పార్టీ నాయకుల తత్వం మారలేదని ఆరోపించారు. తక్షణమే రాష్ట్రపతి ముర్ము కు ఆదివాసి గిరిజనులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కరిబడి నాగరాజు, చాత్రాతి ప్రసాద్, పసుపులేటి రాము,కొండపల్లి ప్రసాద్, కోటిరెడ్డి సుబ్బారెడ్డి,కక్కిరాల రాము,గుళ్ల రాము,కక్కిరాల మురళి, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## పోలవరం విధ్వంసంతో చరిత్ర హీనుడిగా జగన్

మొదటిపేజి తరువాయి

చంద్రబాబుయే నన్నారు. జగన్ 2019 ఎన్నికల హామీలో నిర్వాసితులకు ఇచ్చిన హామీలు అధికారంలోకి వచ్చిన తర్వాత నీటి మూటలు అయ్యాయి అన్నారు. పోలవరం విషయంలో అబద్ధాలు అసత్యాలు మాట్లాడే జగన్ ను తెలుగుజాతి ప్రజలు, రైతులు క్షమించరన్నారు

## క్షతగాత్రుడుని ఆసుపత్రికి తరలించిన ఎమ్మెల్యే 'చిర్రి'



**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్ :** మండలంలోని జాతీయ రహదారిలో దర్భగూడెం గ్రామం సబ్ స్టేషన్ సమీపంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కారు ,బైక్ ఢీకొనడంతో వ్యక్తికి తీవ్ర గాయాలపాలై అపస్మారక స్థితిలో ఉండటాన్ని అటువైపుగా వెళుతున్న పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు గుర్తించి వెంటనే స్పందించి క్షత గాత్రుడుని తన వెంట ఉన్న పోలీస్ వాహనంలో ఆసుపత్రికి తరలించేలా ఏర్పాటు చేసి క్షతగాత్రుడి ప్రాణాలు కాపాడారు. ఎస్సై పి నవీన్ కుమార్ తన సిబ్బంది వాహనంలో గాయపడిన వ్యక్తిని జంగారెడ్డిగూడెం ఆసుపత్రికి తరలించి సకాలంలో వైద్యం అందేలా చేశారు. అధ్యంతం సంఘటన చూసిన స్థానికులు ఎమ్మెల్యే బాలరాజును పోలీస్ సిబ్బందిని అభినందించారు.

## రాష్ట్రపతి అవార్డు గ్రహీతకు వికార్ జనరల్ సత్కారం



**దెందులూరు,మేజర్ న్యూస్:** రాష్ట్రపతి అవార్డు గ్రహీత ఇంటర్నేషనల్ స్కేటర్ జెస్సి రాజ్‌ను ఆదివారం సెయింట్ జాన్స్ డిఈడి కళాశాలలో ఏలూరు ఆర్‌సిఎం పీఠంవికార్ జనరల్ డాక్టర్ ఫాదర్ పి బాల పూల కిరీటం ,శాలువా,జ్ఞాపికతో సత్కరించారు. తల్లిదండ్రులు కుటుంబ సభ్యుల ను అభినందించారు. మరిన్ని విజయాలు సాధించాలని ఆశీర్వదించారు.

## శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు అన్నదానం

**– పాల్గొన్న భక్తులు**



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు ఆదివారం దేవస్థాన అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మీ ఆధ్వర్యంలో అమ్మవారి దర్శనా నికి సుదూర ప్రాంతాల నుండి వచ్చు భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఆదివారం అన్నప్రసాద వితరణ దాతలు పెద్దాపురం పట్టణానికి చెందిన బలివాడ అశుతోష్, మాధవి దంపతులు, కోలా రంగ, అరుణ దంపతులు వారి సహకారంతో నిర్వహించినట్లు దేవస్థాన అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్ర సాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, శంకర శాస్త్రి, ఆసాదులు రాయ రామ చంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్‌క ుమార్, సిబ్బంది వెంకటరమణ, గౌరి, వరహాలు, లోవ, శివ తదితరులు పాల్గొన్నారు.

## అత్యంత వైభవంగా శ్రీ సత్యదేవుని రథోత్సవం

**అన్నవరం, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధిలో ఆదివారం శ్రీ స్వామివారి రథోత్సవ సేవ అత్యంత వైభవంగా నిర్వహించారు. వచ్చిన భక్తులు టికెట్ తీసుకుని శ్రీ స్వామివారి రథ సేవలో పాల్గొన్నారు. భక్తులు గ్రామస్తులు రథంతోపాటు రాజగోపురం చుట్టూ ప్రదక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ రథోత్సవ సేవలో ఆలయ వేద పండితులు, ఆలయ అర్చకులు, అర్చకులు, దేవస్థానం ఈవో వీర్ల సుబ్బారావు దంపతులు, ఏఈఓ కొండలరావు, పిఆర్ఓ దామోర్ల కృష్ణారావు, ఆలయ సూపరెంటెంట్లు సుబ్రహ్మణ్యం, సతీష్, సూపరెంట్ ఐ.వి.రామారావు, పిఆర్ఓ విభాగం గణపతి, పెద్దింటి తలుపులయ్య, దేవస్థానం అధికారులు, భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ నాయకర్‌కు తప్పిన ప్రమాదం..

మొదటిపేజి తరువాయి

ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు, వ్యాపారవేత్త బొమ్మిడి రవి శ్రీనివాస్, పార్టీ నాయకులు బందెల రవీంద్ర, ఆచరణ చంద్రశేఖర్,వలవల నాని కోటిపల్లి వెంకటేశ్వరరావు తదితరులు ఎమ్మెల్యేను కలిసి పరామర్శించారు.

## మంత్రి పార్ధసారధి చాణక్యంతో వైసిపి కోటకు బీటలు !

మొదటిపేజి తరువాయి

తెలుగుదేశం పార్టీకి 8మంది కౌన్సిలర్లు ఉన్నారు. వైస్ చైర్మన్ ఎన్నిక సునాయాసంగా వైఎస్ఆర్ ఖాతాలో సాధారణంగా పడవలసి ఉంది. అయితే ఇక్కడే మంత్రి పార్థసారధి వైసిపి కౌన్సిలర్ల పై దృష్టి సారించారు. వైస్ చైర్మన్ పదవికి రాజీనామా చేసి అసంతృప్తిగా ఉన్న పగడాల సత్యనారాయణను టిడిపి వైపు తిప్పుకునేందుకు ప్లాన్ వేసి ఆయనతోపాటు ఆయన సన్నిహితులకు ఎరవేశారు. సుమారు 8 నుండి 10 మంది వైసిపి కౌన్సిలర్లు తెలుగుదేశం పార్టీలోకి వెళ్ళేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. దీంతో కంగారుపడిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ శాసనసభ్యులు మేక వెంకట ప్రతాప్ అప్పారావు కౌన్సిలర్లు జారిపోకుండా ఉండేందుకు పలు ప్రయత్నాలు చేసి కొంత మందితో క్యాంపు రాజకీయం చేశారు. 10 మంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లు తెలుగుదేశం పార్టీ కండువా కప్పుకుంటే వైస్ చైర్మన్ పదవి టిడిపి ఖాతాలో సునాయాసంగా పడుతుంది.

– కౌన్సిలర్లకు మంత్రి పార్థసారధి దిశా నిర్దేశం –

తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లతో పాటు తెలుగుదేశం పార్టీలోకి వచ్చే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు కౌన్సిలర్లతో విజయవాడ క్యాంపు కార్యాలయంలో ఆదివారం సాయంత్రం మంత్రి పార్థసారధి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పిరికి రాజకీయంగా దిశా నిర్దేశం చేశారు మంత్రి పార్థసారధి. రాజకీయంగా ఏ రకంగా ఉండాలని విషయంపై పార్థసారథి కౌన్సిలర్లకు కొన్ని విషయాలను సూచించారు. వైస్ చైర్మన్ ఎన్నిక అనంతరం చైర్ పర్సన్ పై అవిశ్వాస తీర్మానం పెట్టి, చైర్ పర్సన్ సీటును కూడా టిడిపి ఖాతాలో వేసుకోవాల్సిన అవసరాన్ని మంత్రి వివరించినట్లు తెలిసింది.

## నిబంధనలకు అతీతంగా మద్యం షాపులు

మొదటిపేజి తరువాయి

ఏర్పాటు చేస్తున్నారు.

**– అక్రమ సిట్టింగ్ వల్ల ప్రాణ నష్టం –అధికారుల నిర్లక్ష్యం**

–కొన్ని రోజుల క్రితం ఆకివీడు నగర పంచాయతీ పరిధిలోని భీమవరం రోడ్డులో ఉన్న "జల్సా వైన్స్" వద్ద కొల్లిగడ్డ ముని (55) అనే వ్యక్తి మద్యం మత్తులో మృతి చెందాడు. అతను అధికంగా మద్యం సేవించడం వల్ల స్పృహ కోల్పోయి అక్కడే పడిపోయాడని, ఎవరూ పట్టించుకోకపోవడంతో అతని ప్రాణాలు కోల్పోయినట్లు స్థానికులు తెలిపారు. సిట్టింగ్‌కు అనుమతి లేకపోయినా మద్యం షాపుల యాజమాన్యం స్వేచ్ఛగా అక్రమ సెట్టింగ్‌లు ఏర్పాటు చేయడం, దీనివల్ల ప్రాణ నష్టాలు సంభవించడం అత్యంత విచారకారం.

**–ప్రభుత్వం స్పందించాలి – ప్రజల డిమాండ్ –**నియమ నిబంధనలకు వ్యతిరేకంగా ఏర్పాటు చేసిన అక్రమసిట్టింగ్‌లను వెంటనే తొలగించాలి. విద్యాసంస్థలు, నివాస ప్రాంతాలకు సమీపంలో ఉన్న మద్యం షాపులను మూసివేయాలి. సిండికేట్‌గా మారిన మద్యం వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలి. నిబంధనలు అతిక్రమించిన మద్యం షాపుల యాజమాన్యాలపై కేసులు నమోదు చేయాలి.ఎక్సైజ్ శాఖ,పోలీస్ శాఖ మద్యం షాపుల వద్ద అక్రమ కార్యకలాపాలను అరికట్టాలి.

– ప్రభుత్వం మౌనం వీడాలి –

ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు, మహిళా సంఘాలు పలు మార్లు ఈ సమస్యపై ఫిర్యాదులు చేసినా అధికారులు తగిన చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ, ప్రజల ప్రాణాలను పణంగా పెడుతున్నారు.ఇకనైనా ప్రభుత్వం, ఎక్సైజ్ శాఖ సీరియస్‌గా వ్యవహరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని ప్రజలు హెచ్చరిస్తున్నారు. మద్యం షాపుల అనుమతులను పరిశీలించి, ప్రజలకు హాని కలిగించే షాపులను మూసివేయాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రజల కంటతడిపెట్టే ఈ పరిస్థితిని మారుస్తారా? లేక అక్రమ మద్యం వ్యాపారులకు కొమ్ము కాస్తారా? అధికారుల సమాధానం కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారు!

# నేడు మేధా సరస్వతి అమ్మవారికి వసంత పంచమి వేడుకలు





**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** తాడేపల్లిగూడెం మండలం వీరంపాలెం శ్రీ బాలా త్రిపుర సుందరి పీఠంలో కొలువుతీరిన మేధా సరస్వతి అమ్మవారికి వసంత పంచమి వేడుకలు నేడు నిర్వహించడానికి భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. జ్ఞానప్రధాతైన సరస్వతి అమ్మవారు ఈ పీఠంలో దక్షిణామూర్తికి అభిముఖంగా ఉంటూ మేధస్సుకు జ్ఞానాన్ని జోడిస్తూ చిన్నారుల భవితవ్యం అత్యద్భుతంగా ఉండే విధంగా సశాస్త్రీయంగా ఈ ఆలయ నిర్మాణాన్ని కావించారు. ఆలయ నిర్మాణం అయిననాటి నుండి వేలాది మంది చిన్నారులకు ఈ ఆలయంలో అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహిస్తూ చాలా తక్కువ కాలంలో మరో బాసరగా కీర్తి పొందింది శ్రీ మేధా సరస్వతి అమ్మవారి ఆలయ ప్రాంగణం. ఈ ప్రాంగణంలో సరస్వతి అమ్మవారి జన్మదినం గా చెప్పబడే శ్రీ పంచమి రోజున అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి సుదూర ప్రాంతాల నుండి సైతం భక్తులు వేల సంఖ్యలో ఈ పీఠానికి విచ్చేస్తూ ఉంటారు. వారందరి సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ సంవత్సరం వసంత పంచమి వేడుకలకు ప్రాంగణాన్ని సుందరంగా ముస్తాబు చేస్తున్నారు. ఒకే సారి వందలాది అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహించు కోవడానికి వీలుగా భక్తులకు అనువుగా పలు ఏర్పాట్లు చేస్తున్నట్లు శ్రీ బాలా త్రిపుర సుందరి పీఠ నిర్వాహకులు బ్రహ్మశ్రీ గరిమెళ్ళ వెంకటరమణ శాస్త్రి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వసంత పంచమి పండుగ సరస్వతి అమ్మవారి జన్మదినం అని ఆహ్లాదకరమైన వసంత రుతువులో వచ్చే ఈ పండుగ జ్ఞానానికి ప్రతిరూపం అని చిన్నారులు జ్ఞానప్రదాతలుగా ఎదిగి సమాజానికి ఉపయోగపడే గొప్ప వ్యక్తులుగా తీర్చిదిద్దబడాలనేది ఈ ఆలయ నిర్మాణానికి సంకల్పం అన్నారు. వసంత పంచమితో శుభ కార్యక్రమాలు ప్రారంభమవుతాయని శుభాలకు ప్రతిరూపంగా ఈ పండుగను భావిస్తారని ఈ పండుగ రోజు పసుపు వర్ణం శుభాలకు ప్రతిరూపంగా ఉంటుందని అందుకనే భక్తులు ఎక్కువగా వసంత పంచమి రోజు పసుపు రంగు దుస్తులు ధరించడం పసుపు రంగు పువ్వులు అమ్మవారికి సమర్పించడం వంటివి చేస్తూ ఉంటారని, ఇవి శుభ సూచకంగా భక్తులు భావిస్తారని అన్నారు. దీని కోసం పీఠంలో అనేక ఏర్పాట్లు చేశామని విచ్చేసిన భక్తులందరికీ ఉచిత అన్న ప్రసాద వితరణ చేస్తామని తెలిపారు.

## బహుజన కులాల ఐక్యత ద్వారా రాజ్యాధికారం సాధిస్తాం

– బీఎస్పీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బక్కా పరంజ్యోతి



**ఏలూరు,మేజర్ న్యూస్:** బీఎస్పీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బక్కా పరంజ్యోతి ఆదివారం స్థానిక ఒక ప్రయివేటు పంక్షన్ హాలులో జరిగిన ఏలూరు,దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గాల సమీక్షా సమావేశం ఏలూరు పార్లమెంటు సమన్వయ కర్త ప్రొఫెసర్ డాక్టర్ ఎన్ఎడి పాల్ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు బక్కా పరంజ్యోతి మాట్లాడుతూ బహుజన కులాలను ఐక్యం చేసి రాజ్యాధికారం సాధించే దిశగా రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో పార్టీ ని బలోపేతం చేస్తున్నామని రాబోయే అన్ని స్థానిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు నాయకులను సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో నేతల రమేష్ బాబు, గుదే రాంబాబు, సీహెచ్ సాయిరాజు,అందుగుల రతన్ కాంత్,దాసి వెంకటేశ్వర్లు ,పాల్గొన్నారు

## హమ్మయ్య .... భీమడోలు రైల్వే గేట్ తెరుచుకుంది



**భీమడోలు,మేజర్ న్యూస్:** భీమడోలు రైల్వే గేట్ వద్ద చేపట్టిన రైల్వే ట్రాక్ మరమ్మతు పనులు ఆదివారంతో పూర్తయ్యాయి. సాయంత్రం దాటిన తర్వాత రైల్వే అధికారులు రైల్వే గేట్ మీదుగా రాకపోకలకు అనుమతించారు.

మరమ్మతు చేయవలసిన పనులు అనుకొన్న దానికన్నా ఎక్కువగా ఉండటంతో తొలుత ప్రకటించిన నిర్ణీత గడువులో పనులు పూర్తి కాలేదని,ఈ నేపథ్యంలో అనివార్యంగా మరమ్మత్తు పనులకు కేటాయించిన సమయాన్ని పెంచవలసి వచ్చిందని రైల్వే అధికారులు వివరించారు.

# కూటమి ప్రభుత్వం తక్షణమే లబ్ధిదారులకు ఇళ్లు ఇవ్వాలి

– సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేగా ప్రభాకర్



**ఏలూరు,మేజర్ న్యూస్:** కూటమి నాయకులు గత ఎన్నికల సందర్భంగా ఇచ్చిన వాగ్దానం మేరకు తక్షణమే ఇళ్ల స్థలాలు లేని పేదలకు ఇళ్ళు ఇవ్వాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేగా ప్రభాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ),ఏలూరు 2వ డివిజన్ నందు అడ్డగర్ల లక్ష్మీ ఇందిరా ఆధ్వర్యంలో పేద ప్రజలకు ఇంటి స్థలాలను పెంచి ఇవ్వాలని రెండవ రోజు అర్జీల నమోదు కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేగా ప్రభాకర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా పేదవాళ్లకు పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇళ్ల స్థలం ఇస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. పేదలు పట్టణ ప్రాంతంలో సొంత ఇళ్లు లేక అద్దె ఇళ్లలో నివసిస్తూ తీవ్ర వ్యవస్థలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారం చేపట్టి ఎనిమిది నెలలు గడుస్తున్న పేదవాడి సొంత ఇంటి కల నెరవేర్చేందుకు కూటమి ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని ఆ దిశగా గత ప్రభుత్వం మంజూరు చేసిన పట్టణ ప్రాంతాల్లో సెంటు భూమిని రెండు సెంట్లుగా మార్పు చేసి పట్టాలు జారీచేసి వారికి ఇళ్ల స్థలాలు అందజేయాలని,అలానే ఇంటి నిర్మాణానికి రూ 5లక్షలు అందించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 10వ తేదీన పూర్తి చేసిన అర్జీలను జిల్లా కలెక్టర్‌కి అందించే కార్యక్రమంలో లబ్ధిదారులందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. సిపిఐ ఏలూరు ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్ మాట్లాడుతూ ఇళ్ల స్థలాలను లబ్ధిదారులకు తక్షణమే అందించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుని,ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమితి సభ్యులు బళ్ల కనక దుర్గారావు,గొర్లి స్వాతి,ఉప్పులూరి లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి అన్యాయయి సిపిఎం




**నరసాపురం రూరల్,మేజర్‌న్యూస్ :**కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్టును వ్యతిరేకిస్తూ సి. పి.యం పార్టీ నరసాపురం మండల కమిటీ ఆధ్వర్యంలో లక్ష్మణే శ్వరం సెంటర్లో ఆదివారం నిరసన వ్యక్తం చేసారు.ఈ సందర్భంగా మండల కార్యదర్శి జల్లి రామమోహనరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్టులో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు. ప్రధానమైన రంగాలకు ప్రాధాన్యతనివ్వలేదని విమర్శించారు.ఈ కార్యక్రమంలో బొక్కా శ్రీనివాస్,గుత్తుల నాగేశ్వరావు, కడలి నాగరాజు, సాగర్, నరసింహాస్వామి తదితరులుపాల్గొన్నారు.

## బీఎస్పీ మద్దతు కోరిన ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి భీమేశ్వరరావు



**మేజర్‌న్యూస్ :** బీఎస్పీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బక్కా పరంజ్యోతిని మద్దతు కోరిన ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి చిక్కా భీమేశ్వరరావు ఆదివారం ఏలూరు విచ్చేసిన బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) రాష్ట్ర అధ్యక్షులు బక్కా పరంజ్యోతిని కలిసి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎంఎల్సీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని తనకు మద్దతు తెలియజేయమని కోరుతూకరపత్రాలు అందజేయడం జరిగింది

## పోణంగి శివారులో ముగ్గురు పేకాట రాయుళ్లు అరెస్టు

**ఏలూరు,మేజర్ న్యూస్ :** రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పోణంగి గ్రామ శివారులలో పేకాట శిబిరాన్ని నిర్వహిస్తున్నారన్న సమాచారాన్ని ఏలూరు రూరల్ ఎస్సై దుర్గాప్రసాద్ అందుకుని ఆదివారం రాత్రి దాడి చేశారు. అక్కడ పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 2900 నగదుతో పాటు రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడిలో ఏలూరు రూరల్ ఎస్సై దుర్గ ప్రసాద్‌తో పాటు సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## దళిత నాయకులు శ్రీధర్ మాతృమూర్తి మృతి



నరసాపురం, మేజర్ న్యూస్ : జై భీమ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, ప్రముఖ న్యాయవాది, నియోజకవర్గ దళిత నాయకులు సోడదాసి శ్రీధర్ మాతృమూర్తి సోడ దాసి శాంతమ్మ (78)ఆదివారం తెల్లవారుజామున మృతి చెందారు. ఆమె ప్రభుత్వ ఉపాధ్యాయురాలుగా పనిచేశారు. గత కొంతకాలంగా అనారోగ్యంగా ఉంటూ వారి నివాసంలో మృతి చెందారు. శ్రీధర్ ను దళిత సంఘాల నాయకులు, న్యాయవాదులు, పట్టణ ప్రముఖులు పరామర్శించారు. సోమవారం ఉదయం భూస్థాపన కార్యక్రమం జరుగుతుందని కుటుంబ సభ్యులు తెలిపారు.

# వైభవంగా శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు





**పెనుగొండ / పోడూరు,మేజర్ న్యూస్:** శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఏకాదశ వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. పోడూరు మండలం కొమ్ము చిక్కాల లో మాజీ మంత్రి ,ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ నిర్మించిన ఆలయంలో ఆదివారం ఉదయం బ్రహ్మశ్రీ వేదమూర్తులైన శ్రీమాన్ మానేపల్లి రామలింగేశ్వర శర్మ ఆశీస్సులతో సంకల్పం, పుణ్యాహవచనం, దీక్షాధారణ అనంతరం శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామికి పితాని సత్యనారాయణ ,అనంత లక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో పంచామృతాలతో అభిషేకాదులు నిర్వహించారు. అనంతరం అగ్ని ప్రతిష్టాపన అకల్మష హోమం, సర్వ దేవతా ప్రార్థన తీర్థ ప్రసాదాల వితరణ నిర్వహించారు,కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామికి ఏకాదశ వార్షికోత్సవం పురస్కరించుకొని భక్తులచే 108 కలశాలతో సారి స్వామి వారికి సమర్పించారు. ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అనంతలక్ష్మి దంపతులు,పితాని గిరిధర్ గోపాలకృష్ణ పావని దంపతులు, పితాని వెంకట్ సురేష్ నాగ సాహితీ దంపతులు,పితాని భానుచందర్ నాగ స్వాతి దంపతులు ప్రత్యేక పూజలు ,అభిషేకాదులు నిర్వహించారు, కలియుగ వరుడు శ్రీ మదఖిలాండ కోటి బ్రహ్మాండనాయకుని పరిపూర్ణ అనుగ్రహం కొరకు పూజలు నిర్వహించారు. సాయంత్రం హోమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు,ఆలయ కమిటీ పెద్దలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై దాడి : 8మందిన అరెస్ట్

– రూ.5,300లు నగదు,6 ద్విచక్ర వాహనాలు స్వాధీనం



**ఆగిరిపల్లి,మేజర్ న్యూస్:** మండల పరిధి చిన్న ఆగిరిపల్లి గ్రామం శివారులో ఆదివారం పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేసి 8 మందిన అరెస్ట్ చేసి,రూ.5,300లు నగదు,6 ద్విచక్ర వాహనాలు స్వాధీనపరుచుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శుభ శేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండల పరిధిలో ఎవరైనా కోడిపందాలు,పేకాటలు నిర్వహిస్తే,వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని,అసాంఘిక కార్యకలాపాల సమాచారాన్ని డయల్ 112కు గాని, ఆగిరిపల్లి ఎస్సై నెంబర్ 94407 96444కు సమాచారం అందించిన, వెంటనే చర్యలు తీసుకుంటామ ని, సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ విఘ్నేశ్వర దివ్యాంగుల సమితి సేవలు అభినందనీయం



**భీమడోలు,మేజర్ న్యూస్:** గుండుగొలను కేంద్రంగా పనిచేస్తున్న శ్రీ విఘ్నేశ్వర దివ్యాంగుల సేవా సమితి నెలవారీ చేపడుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని, పలువురు వక్తలు పేర్కొన్నారు. సేవా సమితి కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో గ్రామ పరిధిలోని 60 మంది దివ్యాంగులకు సన్నబియ్యము,పండ్లు, పౌష్టికాహారం అందజేశారు. కార్యక్రమానికి దాతలుగా అదే గ్రామానికి చెందిన దాట్ల అర్జునరాజు,శకుంతల దంపతులు వ్యవహరించారు. పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దాతలను నిర్వాహకులు అభినందించారు. కార్యక్రమంలో ప్రముఖులు పేరేచర్ల సునీల్ వర్మ,శ్యామల రాజు,జి శ్రీను, ఏ సోములు పాల్గొన్నారు.

# అధికారులు వదిలేశారు : ట్రాలీ ఆటో సభ్యులు మరమ్మతులు చేశారు

– శ్రీ జగదాంబ తల్లి ఆటో యూనియన్ సభ్యులను అభినందించిన గ్రామస్తులు



**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్:** అధికారులు తమకు ఎందుకులే డబ్బు ఖర్చవుతుంది అని గాలికి వదిలేస్తే ఆటో యూనియన్ సభ్యులు డబ్బు ఖర్చు పెట్టి మరమ్మత్తులు చేశారు. వారు చేసిన పనికి ప్రయాణికులు గ్రామస్తులు అభినందిస్తున్నారు. వివరాల్లోకి వెళితే తల్లాడ – దేవరపల్లి జాతీయ రహదారిలో తాటాకులగూడెం జీలుగుమిల్లి గ్రామాలలో ఉన్న రహదారికి మరమ్మతులు చేసే కారణంతో జాతీయ రహదారి అధికారులు తవ్వి నాసిరకం మెటీరియల్ తో మరమ్మతులు చేశారు. అది కొన్ని రోజులకే పాడైపోయి రహదారి భారీ గోతులుగా ఏర్పడింది.ఆ గోతులలో అనేక కారులు, ద్విచక్ర వాహనాలు,భారీ వాహనాలు మరమ్మతులకు గురై ఎంతో నష్టపోయారు. ద్విచక్ర వాహనదారులకు ప్రమాదాలు జరిగిన సందర్భాలు అనేకం. అధికారులు ఎలాగా మరమ్మతులు చేపట్టడం లేదని జీలుగుమిల్లిలోని శ్రీ జగదాంబ తల్లి ట్రాలీ ఆటో ఓనర్స్ డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెండు గ్రామలలోని రోడ్డుకు ఏర్పడిన గోతులను ఆదివారం జెసిబి సహాయంతో సుమారు 30 వేల రూపాయలు ఖర్చుపెట్టి మరమ్మతులు చేశారు. గత ఐదు నెలలుగా వాహనదారులు పడుతున్న ఇబ్బందులకు దారి చూపించారు. అధికారులు చేయలేని పనిని రోజువారి పని చేసుకునే యూనియన్ సభ్యులు చేయడంతో వాహన చోధకులు, గ్రామస్తులు వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ మాజీ ప్రెసిడెంట్ యామాల శ్రీను, వైస్ ప్రెసిడెంట్ నాగరాజు, ట్రెజరర్ దారా మనోజ్ కుమార్, సెక్రటరీ గుడ్ల రాంబాబు, జాయింట్ సెక్రటరీ నరసింహ, మనెల్లి మోహన్, గోపి, పుల్లారావు,రవీంద్ర, డేవిడ్, సునీల్, మహేష్ , వాసా శ్రీను,యాసీన్, బుజ్జి, దేవుడు శ్రీను, సత్యనారాయణ, గుల్లా రాజేష్, వారా జగన్ ,ట్రాలీ ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# మాఘమాసం సవితి సందర్భంగా లక్ష్మీ గణపతికి ప్రత్యేక పూజలు





**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** తాడేపల్లిగూడెం ఏలూరు రోడ్డు లో వేంచేసి ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి పంచాయతన క్షేత్రంలో మాఘమాసం చవితి తిథిని పురస్కరించుకొని లక్ష్మీ గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం విఘ్నేశ్వర పూజ మహన్యాసం అనంతరం లక్ష్మీ గణపతి మూలవిరాట్‌కు పంచామృతాలు పలరసాలు సుగంధ ద్రవ్యాలు వివిధ రకాల పానీయాలతో లక్ష్మీ గణపతిని అభిషేకించారు. అనంతరం స్వామి వారిని భక్తుల దర్శనార్థం అలంకరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ ఆర్యవైశ్య సంఘం కార్యదర్శి నున్న బాలత్రిపుర సుందర రావు, పూర్వాధ్యక్షులు పేరూరి కాశయ్య ఆలయ కార్యదర్శి ఆలపాటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. పూజానంతరం భక్తులకు నీరాజనం మంత్రపుష్పం అందజేశారు.

# హిందూ ధర్మాన్ని ఆచరిద్దాం ధర్మరక్షణకై నడుం బిగిద్దాం

– ఆర్ఎస్ఎస్ ప్రముఖ వేదుల జనార్ధన్ రావు పిలుపు



**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్ :** హిందూ ధర్మాన్ని ఆచరిద్దాం ధర్మరక్షణకై నడుం బిగిద్దాం అనే నినాదంతో గడప గడపకు వెళ్లి హిందూ ధర్మ ప్రచారానికి సమరసత సేవా ఫౌండేషన్ నిరంతరం పనిచేస్తున్నదని ఆ దిశలో ప్రతి హిందువు కూడా కృషి చేయాలని ఆర్ఎస్ఎస్ ప్రచార ప్రముఖ్ వేదుల జనార్ధన రావు పిలుపునిచ్చారు. ఆదివారం ఉదయం జీలుగు మిల్లి శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయం నందు జీలుగుమిల్లి సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా ఫౌండేషన్ కో కన్వీనర్ కొత్తూరి మోహన్ రావు అధ్యక్షతన మండలంలోని ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో సమరసత సేవా ఫౌండేషన్ ధర్మ ప్రచారక్ మంగళగిరి సతీష్ మాట్లాడుతూ ఎస్–ఎస్ఎఫ్ ద్వారా ఇంటింటా ధర్మ ప్రచారం దేవాలయాల నిర్మాణం హరిజన గిరిజన వాడలలో భజనలు బాల సంస్కార కేంద్రాలు ప్రతి పౌర్ణమి నాడు దేవాలయాల్లో సామూహిక హారతి కార్యక్రమాలు హరిజన గిరిజనులవారికి అర్చక శిక్షణ ఇవ్వడం వంటి వాటి ద్వారా ధార్మిక చైతన్యానికి ఎస్ ఎస్ ఎఫ్ కృషి చేస్తున్నదని సతీష్ అన్నారు. పై కార్యక్రమంలో ఎస్ ఎస్ ఎఫ్ సహాధర్మ ప్రచారక్ రాగం సత్యనారాయణ, కర్పూరం దుర్గాప్ర సాద్, ఎం వి ఎస్ సుబ్రహ్మణ్యం, శివరామకృష్ణ, దుర్గారావు, కక్కిరాలు ఉపేంద్ర, గాంధీ తదితరులు పాల్గొన్నారు.

# బాపు ఆర్ట్ అకాడమి ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి చిత్ర కళా ప్రదర్శన



**పాలకొల్లు, మేజర్ న్యూస్:** స్థానిక లయన్స్ కమ్యూనిటీ హాల్ నందు జరిగిన బాపు ఆర్ట్ అకాడమి పాలకొల్లు వారి 9వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన రాష్ట్ర స్థాయి చిత్ర కళా ప్రదర్శన , చిత్ర కళాకారులు ఆర్ట్ క్యాంప్ కార్యక్రమం జరిగింది, ఈ చిత్ర గల ప్రదర్శనకు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సిహెచ్ సత్యనారాయణ మూర్తి విచ్చేశారు, చిత్రకళా కారులు వేసిన చిత్రకళలను అభినందించారు,జోగాడ ఉమామహేశ్వరరావు, రవిలిశెట్టి శ్రీనివాస్,గంగిరెడ్ల ప్రసాద్, పెచ్చేటి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు,

# వారం రోజుల్లో డయాలసిస్ సెంటర్ ప్రారంభం

– ఆకస్మికంగా పనులు పరిశీలించిన మంత్రి రామానాయుడు



**పాలకొల్లు,మేజర్ న్యూస్:** వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు కానున్న డయాలసిస్ సెంటర్ వారం రోజుల్లో ప్రారంభమవు తుందని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు తెలిపారు. ఆయన ఆదివారం డయాలసిస్ సెంటర్ పనులు, రూ 12.60 కోట్లతో జరుగుతున్న కొత్త భవనం నిర్మాణ పనులనుపరిశీలించారు. ఈ పనులకు సంబంధించి సంబంధిత శాఖ ఇంజనీరింగ్ అధికారులు, ఏజెన్సీల ప్రతినిధులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ సంద ర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ డయాలసిస్ సెంటర్ కి సంబంధించి 90 శాతం పనులు జరిగాయని మరో మూడు రోజుల్లో మిగిలిన 10 శాతం పనులు పూర్తి అవుతాయని తెలిపారు. ఈ ప్రాంతానికి చెందిన డయాలసిస్ రోగులు అర్ధరాత్రి సైతం భీమవరం, ఏలూరు, రాజమండ్రి, తాడేపల్లిగూడెం ,అమలాపురం వంటి ప్రాంతాలకు వెళ్ళవలసి వస్తుందని దీంతో ఎన్నో వ్యయ ప్రయాసలకు లోనవుతున్నారని మంత్రి తెలిపారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని ఎన్నికల సమయంలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటుకు ఇచ్చిన హామీని నెరవేర్చానన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మంజూరైన రెండు డయాలసిస్ సెంటర్లలో ఒకటి పాలకొల్లు అని తెలిపారు. గత టిడిపి ప్రభుత్వంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతంగా ఉండాలనే ఉద్దేశంతో 50 పడక ఆసుపత్రిని వంద పడకల స్థాయికి పెంచి కొత్త భవన నిర్మాణాలకు రూ 12.60 కోట్లు తీసుకు వచ్చానని తెలిపారు. కొత్త భవనం నిర్మాణంను సుందర వనంగా తీర్చిదిద్దేలా ప్రత్యేక దృష్టి సారించినట్లు మంత్రి రామానాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో శాఖపరమైన ఇంజనీరింగ్ అధికారులతో పాటు ప్రభు త్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ వర్మ, నాయకులు గండేటి వెంకటేశ్వరరావు, పెచ్చెట్టి బాబు, మహమ్మద్ జానీ,మామిడి శెట్టి పెద్దిరాజు,ధనాన్ని సూర్య ప్రకాష్, వర్మం గణేష్, బిరుదుకోట శేఖర్, జగ్గోతు రాంబాబు, మల్లంపల్లి పకీర్ బాబు, చినిమిల్లి గణపతి, తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ పార్టీలు మోడల్ కోడ్‌ను విధిగా పాటించాలి



**– 3న పట్టభద్రుల ఎం.ఎల్.సి ఎన్నికకు నోటిఫికేషన్**

**భీమవరం,మేజర్ న్యూస్:** పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో మోడల్ కోడ్ ను రాజకీయ పార్టీలు తూచ తప్పక పాటించాలని జిల్లా రెవెన్యూ అధికారి,సహాయ రిటర్నింగ్ అధికారి మొగిలి వెంకటేశ్వర్లు కోరారు. భీమవరం కలెక్టరేట్ డిఆర్ఓ ఛాంబర్ నందు డిఆర్ఓ, ఏఆర్వో మొగిలి వెంకటేశ్వర్లు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమై తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్, మోడల్ కోడ్ గురించి వివరించారు. తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిందన్నారు. ఈ నెల 3న ఎన్నికల నోటిఫికేషన్ కూడా జారీ అవుతుందన్నారు. 3 నుంచి 10వ తేదీ వరకూ నామినేషన్ల స్వీకరణ ఉంటుందన్నారు. 13న నామినేషన్ల ఉపసంహరణ, 27న ఎన్నికల పోలింగ్ ఉంటుందన్నారు.పోలింగ్ బ్యాలెట్ పేపర్ ద్వారా మాత్రమే నిర్వహిస్తారని అన్నారు. మార్చి 3న ఓట్ల లెక్కింపు ఉంటుందని వివరించారు. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లో ఎన్నికల కోడ్ అమలులో ఉంటుందన్నారు. ఏలూరు జిల్లా కలెక్టర్ రిటర్నింగ్ అధికారి కాగా, ఏఆర్వోలుగా ఆయా జిల్లాల డీఆర్వోలు వ్యవహరిస్తారన్నారు. పశ్చిమగోదావరి జిల్లాలో 69,884 మంది గ్రాడ్యుయేట్ ఓటర్లుగా ఉన్నారన్నారు. 93 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఈ నెల 3 నుంచి 10వ తేదీ వరకు ఏలూరు కలెక్టరేట్లో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందన్నారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీలు ప్రతినిధులు ఐ.ఎన్.సి వంశి రెడ్డి, సిపిఎం ఎం.ఆంజనేయులు, బీఎస్పీ ఎం.రంగరాజు, టిడిపి ఎం.శ్యాంబాబు, జనసేన జయ శివ, ఇన్చార్జి ఎలక్షన్స్ సూపరింటెండెంట్ మద్రాపు సన్యాసిరావు,తదితరులు పాల్గొన్నారు.

# జంగారెడ్డిగూడెంలో చిన్నారుల చిత్రహింసలపై జిల్లా కలెక్టర్ సీరియస్





**– మెరుగైన వైద్య సదుపాయం అందించాలని ఆదేశం**

**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్:** జంగారెడ్డిగూడెంలో దారుణం జరిగింది. చిన్నారుల చిత్రహింసలపై జిల్లా కలెక్టర్ సీరియస్ ఆసుపత్రి సిబ్బంది, ఐసిడిఎస్ అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్న కలెక్టర్ వెట్రిసెల్వి గాయపడిన చిన్నారులకు మెరుగైన వైద్య సదుపాయం అందించాలని ఆదేశం ఆస్పత్రి సిబ్బంది, ఐసిడిఎస్ అధికారులు పర్యవేక్షణలో సంరక్షించాలని తెలిపిన కలెక్టర్. ఈ సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. ఇద్దరు పిల్లలు ఉదయ్ 9, రేణుక 5లను చార్జింగ్ వైర్‌తో చితకబాదిన సవతి తండ్రి పవన్ మద్యం తాగి వచ్చి తనను కూడా కొడతాడు అంటున్న భార్య శారద. కొట్టడమే కాదు గాయాలపై కారం రాస్తాడంటూ ఆరోపిస్తున్న బాధితురాలు. ప్రస్తుతం జంగారెడ్డిగూడెం ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారులు. భర్తతో విడిపోయి పవన్‌తో గత మూడు సంవత్సరాలుగా సహజీవనం చేస్తున్న బాధితురాలు శారద. తల్లితండ్రుల దాష్టికానికి గురైన మైనర్ బాలిక రజిత శ్రీ రేణుక,మైనర్ బాలుడు ఉదయ రాహుల్‌ను ఆర్డీవో ఎంవి రమణ,తహశీల్దార్ కె స్లీవ జోజి పరామర్శించారు. ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారులను జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి ఆదేశాల మేరకు ఆర్డీవో ,తహశీల్దార్ పరామర్శించారు. చిన్నారుల వద్ద వివరాలు అడిగి తెలుసుకుని ఓదార్చారు. వీరికి మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా తహశీల్దార్ వితరణతో నూతన వస్త్రాలను చిన్నారులకు ఆర్డిఓ అందజేశారు.ఏరియా ఆసుపత్రి వైద్యం పొందుతున్న పిల్లలను జిల్లా కలెక్టర్ ఆదేశాలతో వారికి అందుతున్న వైద్య సేవలను పరిశీలిస్తున్న, ఏలూరు జిల్లా.డిసిహెచ్ఎస్ అధికారి డాక్టర్ పాల్ సతీష్ కుమార్. ఏరియా ఆసుపత్రిలో వైద్యం పొందుతున్న పిల్లల ఒంటిపై ఉన్న గాయాలను చూసి ఐసిడి ఎస్.పిడి. కంటతడి పెట్టుకున్నారు.

# ఏబీకి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే ముద్దరబోయిన



**నూజివీడు,మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్‌గా నియమితులైన ఏబీ వెంకటేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు ముద్దరబోయిన వెంకటే శ్వరరావు.ఆదివారం వెంకటేశ్వరరావు చైర్మన్‌గా నియమితు లైన ఏబీ వెంకటేశ్వరరావుని కలిసి రాజకీయంగా పలు అంశాలపై చర్చించారు.

# సురక్షిత సమాజ నిర్మాణం లక్ష్యంగా మహిళా రక్షక దళం ప్రచారం





**ఏలూరు,మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాల మేరకు, ఆదివారం అభయ మహిళా రక్షక దళ సభ్యులు జిల్లా వ్యాప్తంగా బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు ,సోషల్ వెల్ఫేర్ హాస్టల్లో తదితర ముఖ్య ప్రదేశాల్లో తిరుగుతూ గస్తీ నిర్వహించారు. మహిళలు, బాలికలు, వృద్ధుల రక్షణ కోసం ఏర్పాటు చేసిన వాట్స్అప్ నంబర్: 9550351100 గురించి వివరించారు. జాబు ఫ్రాడ్స్, లోన్ ఫ్రాడ్స్,ఏపీకే యాప్ మోసాలు,సోషల్ మీడియా ముప్పులపై అవగాహన కల్పించారు. అపరిచితుల లింకులు,మెసేజ్‌లు ఓపెన్ చేయొద్దని హెచ్చరించారు. అత్యవసర సేవల కోసం టోల్‌ఫ్రీ 112 పోలీస్ సహాయం,1098 బాల్య వివాహాల ఫిర్యాదు,1930 సైబర్ నేరాల నివారణ కు ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు భద్రతపై అవగాహన పెంచి,సురక్షిత సమాజనిర్మాణం లక్ష్యంగా రక్షకదళ సభ్యులు ప్రచారం నిర్వహించారు.

# భీమడోలులో రైలు పట్టాల వద్ద గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం



**భీమడోలు,మేజర్ న్యూస్:** భీమడోలు ఫ్లైఓవర్ బ్రిడ్జి దగ్గర్లో గల రైలు పట్టాల వద్ద గుర్తు తెలియని సుమారు 25–30 సం.ల వయస్సు కలిగిన పురుషుడు గుర్తు తెలియని రైలు నుంచి జారిపడి తలకు వెనుక భాగంన బలమైన లోతైన గాయం అయ్యి మృతి చెందినాడు. మృతుని వయస్సు సుమారుగా 25–30.

మృతుని ఎత్తు సుమారుగా 5.6, నలుపు జుట్టు, సామాన్య దేహధారుడ్యం. మృతుడు తెలుపు రంగు పొట్టి చేతుల టి షర్ట్, నలుపు,నీలం రంగు షార్ట్ కలిగి ఉన్నాడు. మృతుని తాలూకా ఎవరూ లేని కారణముగా మృత దేహమును ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రి శవాగారం నందు భద్రపరిచట మైనదని,ఏలూరు రైల్వే ఎస్ఐ సైమన్ 9989219559 కేసు కట్టి దర్యాప్తు చేస్తున్నారని పోలీసులు తెలిపారు.

# డంపింగ్ యార్డ్‌గా మారిన ప్రధాన పంట కాలువ

– చెత్తను పట్టించుకోని ఇరిగేషన్ శాఖ, ప్రజా ప్రతినిధులు



పెనుమంట్ర,మేజర్‌న్యూస్ : మండలం లోని మార్టేరు వద్ద నరసాపురం ప్రధాన పంట కాలువ పరిసర ప్రాంతాల్లోని వర్తక, వ్యాపారులకు చెత్తను పారబోసే డంపింగ్ యార్డ్ గా మారిందని ఆయకట్టు రైతులు, ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిడదవోలు నుండి నరసాపురం వెళ్లే ప్రధాన పంట కాలువ పరిస్థితి చెత్తతోను, కోళ్ల, పశువుల వ్యర్థాలతో నింపివేస్తున్నా,ఇరిగేషన్ శాఖ అధికారులుగానీ,నీటి సంఘాల ప్రతినిధులు గానీ, ప్రజా ప్రతినిధులు గానీ పట్టించు కోవడం లేదని వారు తీవ్రంగా విమర్శిస్తున్నారు. వ్యవసాయ భూముల కోసం, గృహాల నిత్య అవసరాల కోసం,రక్షిత మంచినీటి పథకం క్రింద వాటర్ ట్యాంక్‌లకు ఈ నీరు వెళు తుందని వారు పేర్కొన్నారు. పిల్ల కాలువలు ద్వారా ప్రతి గ్రామానికి ఈ పంట కాలవ నుండి నీటి సరఫరా చేయాలని, అయితే ప్రస్తుతం పంట కాలువలో ఉన్నటువంటి మలినమైన నీరు వల్ల, ప్రజల ఆరోగ్యం పరిస్థితి ఏమిటని వారంతా ప్రశ్నిస్తున్నారు. ముఖ్యంగా ఇటీవల కాలంలో వైరస్, తదితర రోగాల వల్ల చనిపోతున్న కోళ్లను గోనె సంచుల్లో మూటకట్టి కాలవలో పడేస్తున్నా అడిగే వాళ్ళు లేకపోయారని వారు వాపోయారు. ఈ నిడదవోలు –నరసాపురం ప్రధాన పంట కాల్వలో వ్యర్థాలను వేసే పనిని,ఇరిగేషన్ అధికారులు తక్షణం నిరోధించాలని స్థానిక రైతులు, ప్రజలు కోరుతున్నారు.

# క్రీడలకు కృష్ణా రెడ్డి సేవలు నిరుపమానం

– ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ




పెనుమంట్ర, మేజర్ న్యూస్ : బాస్కెట్ బాల్ క్రీడకు అంతర్జాతీయ ప్రఖ్యాతి తెచ్చిన మార్టేరు గ్రామం అని, అలాంటి చోట పుట్టిన పీడీ కర్రి కృష్ణా రెడ్డి ధన్యజీవి అని, మాజీ మంత్రి, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు.

ఆదివారం రాత్రి మార్టేరు లోని ఎస్వీజీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్థానిక ఎస్ వీ జీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో జరిగిన పదవీ విరమణ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు సుదీర్ఘకాలం పీఈ టీగా, పీడీగా సేవలు అందించి,ఎందరో క్రీడా కారులను, తయారు చేయడం గొప్ప విషయం అని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో యాత్ బాస్కెట్ బాల్ అధ్యక్షులు చిర్ల బాలాజీ రెడ్డి,నరసాపురం ఆర్టీసీ డిపో మేనేజర్ సత్తి సుబ్బన్న రెడ్డి, అల్లం భాస్కర రెడ్డి, కర్రి అచ్యుత రామ రెడ్డి, గొలుగురి సత్య నారాయణ రెడ్డి, మానవతా జిల్లా కార్యదర్శి కొత్త సత్యనారాయణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్లో చేనేతకు అన్యాయం : నిరసన వ్యక్తం చేసిన కార్మికులు




నరసాపురం,మేజర్ న్యూస్: శనివారం పార్లమెంట్లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్లో చేనేత రంగానికి అన్యాయం జరిగిందని ఆ సంఘం జిల్లా నాయకులు బూడిద జోగేశ్వరరావు అన్నారు. ఆదివారం స్థానిక వనములమ్మ గుడి దగ్గర కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జోగేశ్వరరావు మాట్లాడుతూ చేనేతకు 200 కోట్లు మాత్రమే కేటాయించడం చేనేతకు కేంద్ర ప్రభుత్వం తీరని అన్యాయం చేసిందన్నారు. దేశంలో వ్యవసాయం తర్వాత చేనేత ప్రధాన వృత్తి అని చెబుతున్నటువంటి పాలకవర్గాలు 45 లక్షల కుటుంబాలు దీని మీద ఆధారపడి జీవిస్తున్నప్పటికీ సరియైన ప్రాతినిధ్యం ఇవ్వలేదని అన్నారు.చేనేత కార్మికులు ఆర్థికంగా వెనుకబడి ఉన్నారని ప్రభుత్వమే చెబుతోంది. దేశవ్యాప్తంగా దాదాపు నాలుగు కోట్ల మంది ఆధారపడి జీవిస్తున్నటువంటి చేనేతకి బడ్జెట్లో కేవలం 200 కోట్ల రూపాయలు కేటాయించడం దుర్మార్గమని ఆయన అన్నారు.బిజెపి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మేము అధికారానికి వస్తే సంవత్సరానికి 5 వేల కోట్ల రూపాయలు కేటాయిస్తామని చెప్పి ఆనాడు వాగ్దానం చేయడం జరిగిందని,ఆనాడు కాంగ్రెస్ అధికారంలో ఉండి 2,900 కోటి రూపాయలు బడ్జెట్లో కేటాయిస్తే ఇది అన్యాయం అని చెప్పిన బిజెపికి ఆ మాటలు గుర్తు లేవని జోగేశ్వరరావు అన్నారు. ఈకార్యక్రమంలో వాసారామలింగం, నీల్లాబుజ్జి, పిచ్చుకచంద్రరావు, సమతం పాండురంగారావు తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు సైకిళ్లను అందజేసిన గ్లోబల్ సపోర్టు ఆర్గనైజేషన్



తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ : గ్లోబల్ సపోర్ట్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు సైకిళ్ల అందజేసిన ఫౌండర్ చెన్నా త్రికళ. పేద విద్యార్థులకు విద్యార్థినులకు సహాయం చేసే కార్యక్రమంలో భాగంగా పెంటపాడుకి చెందిన ఇద్దరు పేద విద్యార్థులకు సైకిళ్ళు దాత రాధిక సహాయంతో అందజేశారు. ట్రస్టీ చెన్నా జనార్దన్ రావు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ చదువుతున్న ఉదయ్ శ్రీనివాస్ కి పెంటపాడు నుంచి గూడెం కాలేజీకి రావడానికి ఎటువంటి సదుపాయం లేక త్రికళను సైకిల్ కావాలని కోరడం జరిగింది. అలాగే హర్ష 5వ తరగతి విద్యార్థి అయిన తను కూడా సైకిల్ లేక ఇబ్బంది పడుతున్నట్లుగా తెలిపి సైకిల్ సహాయం చేయవలసిందిగా కుటుంబ సభ్యులు కోరారు. వారు ఇద్దరు కూడా పేద కుటుంబాలు. దీనితో త్రికళ స్పందించి దాత రాధిక ద్వారా రెండు సైకిళ్లను వారికి మాజీ కౌన్సిలర్ కర్రి ప్రభాకర బాలాజీ ట్రస్టీ జనార్దన్ రావు ఉమా దంపతులతో అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రభాకర్ బాలాజీ మాట్లాడుతూ గత 12 సంవత్సరాల నుంచి త్రికళ ఎంతో మంది పేద విద్యార్థులకు అలాగే ఒంటరి మహిళలకు, వృద్ధాశ్రమాలకు, అనాథ శరణాలయాలకు, ప్రమాద బాధితులకు, ఇంకా అనేక కార్యక్రమాలు చేయడం అభినందనీయమని ఇలాగే ఆవిడ సేవలు కొనసాగించాలని అన్నారు. త్రికళకు దేవుడు ఆయురారోగ్యాలను అష్టైశ్వర్యాలని ప్రసాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆనందరావు మాస్టారు ప్రకాష్ మాస్టారు దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. చెన్నా జనార్దన్ రావు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

## నేటి నుండి మార్చి 8లోపు పిజిఆర్ఎస్ రద్దు



భీమవరం,మేజర్ న్యూస్: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఫిబ్రవరి 3 నుండి మార్చి 8 వ తేదీ లోపు ప్రతి సోమవారం జిల్లా, డివిజన్, మండల కార్యాలయాల్లో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికను (పిజిఆర్ ఎస్) జిల్లా అంతట తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. తదుపరి పిజిఆర్ఎస్ నిర్వహించే తేదీని ప్రకటన ద్వారా తెలియజేయడం జరుగుతుందని,ఈ విషయాన్ని జిల్లా ప్రజలు దృష్టిలో ఉంచుకొని సహకరించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.

# నేటి నుండి మార్చి 8 వరకు పోలీసుల పరిష్కార వేదిక రద్దు



ఏలూరు,మేజర్‌న్యూస్: ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నామని ఎస్పీ తెలిపారు. జిల్లాలోని ప్రజలు ఈ విషయాన్ని గమనించి సుదూర ప్రాంతాల నుండి అర్జీలు ఇవ్వడానికి ప్రజలు పోలీస్ ప్రధాన కార్యాలయంకి రావద్దని ఆయన కోరారు.

## వైభవంగా విశ్వేశ్వర, మందేశ్వర,సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయ పునః ప్రతిష్ఠ

– కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్



పెండపాడు,మేజర్ న్యూస్ : ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో సుమారు 130 సంవత్సరాల చరిత్ర కలిగిన పురాతనమైన ఏకైక స్వయంభు శనేశ్వర ఆలయం పెంటపాడు మండలం ముక్కురాలుపాడులో మాత్రమే గలదు. శని త్రయోదశి రోజున స్వామివారికి పెద్ద సంఖ్యలో తైలాభిషేకం నిర్వహించేందుకు భక్తులు వస్తూ ఉంటారు. దేవాదాయ శాఖ పరిధిలో ఉన్న ఈ ఆలయాన్ని నేడు పొల్లా ప్రతిష్ట చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బొలిశెట్టి శ్రీనివాస్ రాజేశ్వరి సమేత విశ్వేశ్వర స్వామి,బాల త్రిపుర సుందరి సమేత మందేశ్వర స్వామి, వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వార్ల విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ సహకారంతో గ్రామస్తులు గడిచిన మూడు రోజులుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధికి తన వంతు తాను సహకారం చేస్తానని బొలిశెట్టి శ్రీనివాస్ తెలియజేశారు. పెంటపాడు మండలం జనసేన పార్టీ అధ్యక్షుడు పుల్లా బాబి, పాలూరి వెంకటేశ్వరరావు, కూటమి నాయకులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.